శాసనసభ
తెలంగాణ
తెలుగు దినపత్రిక


# దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం

**- దొంతం సంజీవరెడ్డికి మాతృవియోగం**

**- మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 31 :** మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి తల్లి దొంతం బుచ్చమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని మంగళవారం నాడు చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు ఆయన స్వగృహంలో దొంతం బుచ్చమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతి తెలిపి,వారి ఆత్మ శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించి,వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఎమ్మెల్యే తో పాటు నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు అంత్యక్రియలలో ఉన్నారు.

# మీ కోసం జైల్లో న్యూఇయర్ సెలబ్రేషన్స్ రెడీ..

## తెలంగాణ పోలీస్ వినూత్న హెచ్చరిక...!!!



**చందూర్ డిసెంబర్ 31 (శాసనసభ న్యూస్) :** న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా కొంత మంది మద్యం సేవించి వాహనాలు నడపడం, న్యూసెన్స్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడం చేస్తుంటారు. అలాంటి వారికి కోసం తెలంగాణ పోలీస్ ఎక్స్ వేదికగా వినూత్న హెచ్చరికలు పోస్ట్ చేసింది. న్యూఇయర్ సెలబ్రేషన్స్ కోసం పోలీసులు నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించండని సూచించారు. ఇతరులను ఇబ్బంది పెట్టినా, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినా, డ్రగ్స్ వాడినా జైలుపాలవ్వక తప్పదని హెచ్చరించారు. నిబంధనలను పాటించకపోతే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. 'మీ కోసం జైల్లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ రెడీ, ప్రత్యేక ఆహ్వానితులు.. తాగి వాహనం నడిపేవాళ్లు, రోడ్లపై స్టంట్లు, అల్లరి చేసేవాళ్లు, ముఖ్య అతిథులు డ్రగ్స్ సేవించే వ్యక్తులు, మీ కోసం తెలంగాణ పోలీసులు బేడీలతో రెడీగా ఉన్నారు. సహాయం కోసం డయల్ 100 ను సంప్రదించండి' అంటూ వినూత్న తీరులో పోస్ట్ చేశారు.

# ఇరిగి నాగార్జున మృతి బాధాకరం

**కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి.**



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 31 :** చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఇరిగి నాగార్జున ఇటీవల మృతి చెందారు.నాగార్జున ఐదవ దినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు ఆయన అందించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్,పూల యాదయ్య, దండేటికార్ మోహన్,ఆరెకంటి రాధాక్రిష్ణ,ఆరెకంటి జంగయ్య,రమావత్ బిచ్యా నాయక్, కోటేష్,మురళీ,విజయ్,తదితరులు ఉన్నారు.

# రుగ్వేద పాఠశాలలో ఘనంగా

# నూతన సంవత్సర వేడుకలు





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 31 :** రుగ్వేద పాఠశాలలో విద్యార్థులు,టీచర్లు, ప్రధానోపాధ్యాయులు మంగళవారం నాడు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలలో భాగంగా 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానుచందర్ విద్యార్థులకు, టీచర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నూతన ఉత్సాహంతో నూతన విషయాలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరూ చదువులలో ముందుకు సాగుతూ తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ చదువులలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు డాన్సులు, క్యాట్ వాక్ లు, సంస్కృతి, సాంప్రదాయాలపై సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. భాను చందర్, టీచర్లు రజని, జ్యోతి, రమ్య,కవిత, విద్య, కల్పన, మధుష, శ్రీలత, స్వప్న ఆసియ, అశ్విని, మానస పాల్గొనడం జరిగింది.

# నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి

**- పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి.**

**- ఎస్ఎఫ్ ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షుడు బోడో వంశీ.**




**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 31 :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షుడు బోడ.వంశీ ఎగర వేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మస్కు చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్కు చరణ్, ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు.సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కానీ నూతనంగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని , కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉంది. ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. దాదాపు విద్యార్థులు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది ఇంతవరకు కూడా విద్యారంగం పైన స్కాలర్షిప్ల పైన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించిన దాఖలాలే లేవు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్దెల శ్రీకాంత్, కంబాలపల్లి విప్లవ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు చింతకింది లక్ష్మణ్, డివిజన్ కమిటీ సభ్యులు బండి సందీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.